# తెలుగు

# పుస్తకసమీక్ష

## 10 వ తరగతి

# తెలుగు

## పుస్తకసమీక్ష-4

పుస్తకం : తెలుగు వెలుగు

సమీక్షకురాలు : బి.గాయత్రి 10-బి సెక్షన్

నెంబర్ : 33

జి.ప.ఉ.పాఠశాల, వెదురుపావులూరు (ముస్తాబాద)

గన్నవరం మండలం * కృష్ణా జిల్లా

# పుస్తక సమీక్ష-4

పుస్తకం పేరు :- తెలుగు వెలుగు

అంశం :- వివిధ శీర్షికలు

సంపాదకుడు :- శ్రీ రామోజీరావు

వెల :- 20/-

పేజీలు :- 98

ముద్రణ :- ఈనాడు పబ్లికేషన్స్

స్పందన :- తెలుగు భాష-సంస్కృతికి దర్పణం

సమీక్షకురాలు :-

బి. గాయత్రి

10 B/S నెం: 33

ఉపాధ్యాయుని సంతకం

జోసునల!

2

నా పేరు బి.గాయత్రి నేను కృష్ణా జిల్లా, గన్నవరం మండలం ముస్తాబాద జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాను. మా తెలుగు ఉపాధ్యాయులవారు మా తరగతి విద్యార్థులను మాకు నచ్చిన పుస్తకాన్ని చదివి దానిని సమీక్ష చేయమన్నారు.

నేను మా ఉపాధ్యాయులవారిని అడిగితే నాకొక పుస్తకాన్ని ఇచ్చారు. ఆ పుస్తకం పేరు 'తెలుగు వెలుగు' మాసపత్రిక. ఇది ఈనాడు పత్రిక నిర్వాహకులచే

ముద్రితమవుతున్నది. దీని వెల 20/- దీనిలో 98 పేజీలు ఉన్నాయి.

నేను పుస్తక సమీక్షకు ఈ పత్రికను ఎంచుకున్నాను.

ఈ పుస్తకంలో ఎన్నో అంశాలు ఉన్నాయి. అవి :-

* 'భాషంటే మానవతా లక్షణం' .....
* 'ఎర్ర ధోవతి' .....
* 'నవలలు రాయాలని ఉంది' .....
* 'మీ ఇద్దరినీ మళ్లీ అలా చూస్తానా?' .....
* 'ఆ పదిమంది' ......
* 'కవిత్వమొక పద్మవ్యూహం' .....
* 'వెలుగు నా వెలుగు బాట' .....

* 'తొలిన తొగవు' .....

* 'ఆ చెట్టు' .....

* 'వెండితొగలే కొత్త పతాకలు' .....

* 'తెలుగు తరంగాలై ఎగసి' మొదలైన అంశాలు దీనిలో ఉన్నాయి. దీనిలో నేను కొన్ని అంశాలు మాత్రమే చదివాను.

'భాషంటే మానవతా లక్షణం' దీనిని 'ఆడ్రి అజౌలి' చెప్పారు. భాష యొక్క గొప్పదనాన్ని, దాని ఆవశ్యకతను గురించి ఎంతో మనోహరంగా చెప్పారు. ఆ సందేశాన్ని 'అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం' సందర్భంగా చెప్పారు. ఈ విషయం అందరం ఆచరించదగినది.

"నవలలు రాయాలని ఉంది". అనే వ్యాసం బాగుంది. దీనిని 'వై. సూర్య కుమారి' చెప్పారు. ఈమె సుకుమార్ గురించి చెప్పింది. అతను పట్టుదలతో అనుకున్నది సాధించి చిత్రసీమలో అగ్రదర్శకుడిగా ఎదిగాడు. కానీ ఓ పుస్తకప్రియుడిగా, భాషాభిమానిగా ఆయన గురించి తెలుసుకోవాల్సింది చాలా ఉంది అని గొప్పగా చెప్పారు.

'కవిత్వమొక పద్మవ్యూహం' అనే వ్యాసం 'శంకరనారాయణ' గారు చెప్పారు. కవిత్వం రాయాలంటే ఎన్నో సందేహాలు ఉంటాయి. ఎందుకంటే ఏ అంశం మీదనైనా, ఏ అంశం గురించైనా కవిత్వం రాయాలంటే వారు ఎన్ని కష్టాలు, సంతోషాలను అనుభవిస్తున్నారో కేవలం

వాళ్ళకే తెలుస్తుంది అని గొప్పగా చెప్పారు.

"తెలుగు నా వెలుగు బాట" దీనిని 'చిత్తలూరి మురళీకృష్ణ' గారు చెప్పారు. "ఎవరికి ఎన్ని భాషలు వచ్చాయన్నది ముఖ్యం కాదు. ప్రతి ఒక్కరికి మాతృభాష తప్పనిసరిగా వచ్చి ఉండాలి. దానిలో ఎంత ప్రావీణ్యం ఉంటే మిగతా భాషలు కూడా అంత బాగా, వేగంగా నేర్చుకోవచ్చు" అని చెప్పారు. ఇది నిత్య సత్యం.

"ఆ చెట్టు" దీనిని 'ఎ.గోపి' గారు చెప్పారు. చెట్లు మనలను స్నేహితులుగా భావిస్తాయి. మనం వాటి దగ్గరకు వెళ్ళినప్పుడు ఆకులతో పలకరిస్తూ, పువ్వులతో చిరునవ్వులు నవ్వుతాయని చెప్పారు.

* చెట్టు నా ధ్యానం .....

* చెట్టు నా గానం .....

* చెట్టు నా మనుగడ .....

* చెట్టు నా కవిత్వపు తలగడ..... అద్భుతమైన వాక్యాలు.

"వెండి తీగలే కొత్త పతాకలు" దీనిని 'నెమలి లక్ష్మారెడ్డి' గారు చెప్పారు. ఈ వెండి పతాకలను ఎంతో మందికి కానుకగా, జ్ఞాపికగా ఇచ్చారు. ఆ వెండి కానుకలను అందుకుని ఎంతోగానో మురిసిపోయారు. అనితర సాధ్యమైన ఏకాగ్రత, ఓపికలతో వాటిని రూపొందించే ఆ స్వర్ణకారుల హస్తకళా నైపుణ్యం.....

తెలుగు జాతికే గర్వకారణం అని చెప్పారు.

"తెలుగు తరంగాలై ఎగసి" అంటే తెలుగు రాష్ట్రాల మాతృభాష పరిరక్షణ నినాదాలతో హోరెత్తాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, భాషాభిమానులు, మేధావులు, నాయకులు భాషాస్ఫూర్తిని దశదిశలా చేపట్టాలి. వివిధ కార్యక్రమాలు మనభాషను మనం కాపాడుకుని తీరాలన్న సందేశాన్ని ప్రజల్లోకి బలం తీసుకెళ్లాయి. తెలుగు భాషాభివృద్ధిని కోరడమంటే అమ్మకు అన్నం పెట్టండని అడగటమే! అని "వై.లక్ష్మణరావు" చక్కగా చెప్పారు.

## గ్రహించిన విషయం :-

ఈ పుస్తక సమీక్షను చేయడం ద్వారా నేను ఎన్నో విషయాలు గ్రహించాను. ఈ పుస్తకంలో మేము తెలుసుకోవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఈ పుస్తకంలో తెలుగు భాష, కవిత్వం, చెట్లు, వెండి ఆభరణాల గురించి ఎంతో చక్కగా చెప్పారు. కవితలు, కథలు, తెలుగు ముచ్చట్లు, వ్యాసాలు, అభిప్రాయాలు ఇలా అనేకం ఉన్నాయి. దేనికదే సాటి అన్నట్లున్నాయి.

ఈ పుస్తకంలో భాషలు, సంస్కృతి ఇతర విషయాలతో పాటు విద్యార్థులకు సంబంధించిన విషయాలు కూడా ఉంటే ఎంతో బాగుంటుంది. అప్పుడు అందరు ఈ పుస్తకాన్ని దాచుకుంటారు. ఈ పుస్తకంలో జోక్స్,

పొడుపు కథలు, రంగులు వేయండి మొదలైనవి ఉంటే ఎంతో బాగుంటుంది. ఈ పుస్తకంలోని పేజీలు కొంచెం మందంగా, కొంచెం ఎక్కువ ఉంటే చాలా బాగుంటుందని భావించాను.

"చిరిగిన చొక్కా అయినా తొడుక్కో!
మంచి పుస్తకం కొనుక్కో!"

## ముగింపు :-

మిత్రులారా! ఈ పుస్తకంలోని విషయాలు ఎంతో ఆసక్తిగా, ఆశ్చర్యంగా ఉన్నాయి. ఈ పుస్తకంలోని ప్రతి విషయం నా మనసును ఆకట్టుకున్నాయి. ఇలాంటి పుస్తకాలను చదివితే మనసు చాలా ప్రశాంతంగా ఉంటుంది. విద్యార్థులు తమ పుస్తకాలనే కాక ఇటువంటి పుస్తకాలను కూడా చదివితే జ్ఞానం పెరుగుతుంది.

ఇటువంటి పుస్తకాలను చదివితే లోకజ్ఞానం కూడా పెరుగుతుంది. ఈ పుస్తకాన్ని చదివిన తరువాత ఇప్పటి

వరకు ఇటువంటి పుస్తకాలను ఎందుకు చదవలేదు? అనిపించింది.

అలాగే మనం చదివిన అంశాన్ని ఇంకా కొంతమందికి చెప్తే మనకు ఇంకా బాగా గుర్తుంటుంది. మరో పది మందికి జ్ఞానాన్ని పంచిన వారిమౌతాము.

అలాగే ఈ పుస్తకంలో మన మాతృభాష యొక్క గొప్పదనం, మన భాషలోని మాధుర్యాన్ని చాలా చక్కగా వివరించారు. మనం ఎక్కువగా హాస్య సంబంధమైన కథలను

చదవడానికి ఇష్టపడలాం.

కాని ప్రతిసారి అవే కాక అప్పుడప్పుడు మన సంస్కృతికి, సాంప్రదాయాలకు సంబంధించిన విషయాలు ఉన్న పుస్తకాలను కూడా చదవాలి. అత్యంత ప్రతిష్టాత్మకంగా పత్రికా, T.V రంగాలలో, రచనా వ్యాసంగంలో విశేష సేవలందిస్తూ కీర్తి గడించిన 'శ్రీరామోజీరావుగారికి నమస్సులు!'


ఇటువంటి మంచి పుస్తకాన్ని అందించిన వారి సిబ్బందికి, రచయితలకు ధన్యవాదములు శ్రీ రామోజీరావు గారికి నా హృదయపూర్వక నమస్కారాలు మిత్రులారా! మరోమంచి పుస్తకసమీక్షతో మళ్ళీ మీ ముందుకు వస్తాను.


బి.గాయత్రి 10 B/S

జి.ప.ఉ.పాఠశాల, వెదురుపావులూరు, కృష్ణాజిల్లా.



# ధన్యవాదములు




ధన్యవాదములు
అక్షరార్చన.కామ్


For More updates
Please Visit Our Website
akshararchana.com